# విదేశీ సువార్త ప్రకటనలోని సవ్వాలును ఎదుర్కొనడం

సంఘపు పని యొక్క కేంద్రంలో విదేశీయ సువార్త యొక్క సవ్వాలు నిలిచియుంది. “దేవునికి ఒకే కుమారుదున్నాదు, ఆయన మిషనెరీ” అని ఒక వ్యక్తి అన్నాడు. ప్రభువైన యేసు పరలోకాన్ని వీడి భూలోకానికి అవతరించింది “నశించిన దానిని వెదకి రక్షించుట” కే (లూకా 19:10). సంఘము నేడు క్రీస్తు శరీరమైయుంది, దాని ప్రాధాన్యతలు తన యజమానునిచే నియమింపబడ్డాయి. “నశించిన దానిని వెదకి రక్షించడం ఆయన పనియైయున్నట్టయితే,” నేడు దానిని జరిగించడం ఆయన ప్రజల కర్తవ్యమైయుంటుంది. తమ ప్రభువుకును, ఆయన పనికిని నమ్మకస్థులైన సంఘ నాయకులు విదేశీయ సువార్త పని యొక్క సవ్వాలుపై దృష్టి నిలపాలి.

విదేశీయ సువార్త పనికి సంబంధించిన స్థానిక సంఘం యొక్క నాయకత్వాన్ని రెండు సమస్యలు బాధిస్తాయి: (1) దానిని చేయడం మరియు (2) దానిని సరిగా చేయడం!

## సంఘమును విదేశీయ సువార్త పనులలో నిమఘ్నము చేయు

సంఘనాయకులు విదేశీయ సువార్త పనియొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పుతూ ఉండాలి.[1] సంఘము సమస్త జనులను శిష్యులనుగా చేయాలి (మత్తయి. 28:18-20). ఈ విషయంలో పెద్దలు ఎదుర్కొనే సమస్య, సంఘర్షణగా గాని లేక అనంగీకారం కానవసరం లేదు, గాని అది నిద్రమత్తైయుండవచ్చు. అసలు ప్రశ్న యిది: “లోకమంతటికి సువార్తను కొని పోయేలా సంఘ నాయకులు సభ్యులను ఎలా కదలిక చేయగలరు?” ఇందును గూర్చి అయిదు సలహాలను పరికించుదాం.

### విదేశీయ సువార్త చేయాలనే మనస్సుగల నాయకత్వానికి యివ్వు

ఒక స్థానిక సంఘం విదేశీ - సువార్త పనికి ఎక్కువగా సమర్పించుకోవాలంటే, ఆలాటి మనస్సుగల నాయకత్వం అవసరం. దాని గూర్చిన అక్కర వారికే లేకున్నట్టయితే, సువార్తను

ప్రపంచ వ్యాప్తం చేయడంలో యితరులను పురికొల్పలేరు. ప్రభువైన యేసు పేతురుతో యిలా అన్నారు, “నీ మనస్సు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుము” (లూకా 22:32). విదేశీయ సువార్త పనికి యితరులను త్రిప్పకముందు, ఒకవేళ వారే త్రిప్పబడవలసి యుంటారు.

సంఘ నాయకులందరు విదేశీయ సువార్త పనిని గూర్చి అక్కరగలవారు కారా? “వారి” సంఘాన్ని మాత్రమే కట్టుకొనడంలో కొందరు సువార్తికులు అక్కరగల వారైయుండి, మిషనెరీలను “అనుమానాస్పదంగా” చూస్తూ ఉంటారు. కొందరు పెద్దలు కూడా, విదేశీయ సువార్త విషయంలో అభిలాష లేనివారుగా ఉంటారు, నీవు దానిని సందేహించుతున్నట్టయితే సంఘ సహాయాన్ని కోరిన కాబోయే మిషనెరీని అడుగు.

## సంఘము యొక్క ఉద్దేశం పట్ల బైబిలు దృక్పథాన్ని తెలియజేయి

రెండవది, స్థానిక సంఘానికి సంఘం పట్ల ఉన్న బైబిలు దృక్పథం అవసరం. ఇంతకు సంఘం అంటే ఏమి?

*సంఘం యొక్క ప్రాథమిక లక్ష్యము తన సభ్యుల స్వలాభాలకు సంబంధించిన వాటిని ప్రసాదించడం మాత్రమే కాదు.* మన తరము యొక్క తీరు. “స్వార్థం”; ఎక్కువభాగం “తనకొరకు.” యితరుల కొరకు అక్కర లేనట్టు ఉంటుంది. తన స్వార్థపరమైన కోర్కెలను నెరవేర్చు కొనడంలోనే అత్యధికమైన అభిలాషను లోకం కనపరచుతోంది. భౌతికవాదం ప్రతి వాంఛను తీర్చుకోవాలని రంకెలు వేస్తూ, వెంటనే తన్ను సంతోషపెట్టుకోవాలని నిర్బంధం చేస్తుంది.

స్వార్థపరత్వంలో మునిగియున్న ఈ తరానికి సంఘం చెప్పేదేమి? స్వార్థపరత్వమనే చెడుగునకు వ్యతిరేకంగా సంఘము బైబిలు హెచ్చరిక సందేశాన్ని అందిస్తూ, ఆత్మత్యాగం అనే సద్గుణాన్ని ఘనపరచుతుందా? సువార్తకు విధేయులైన వారికి సంబంధించిన ఫలితాలు వాక్యోపదేశం చేసిన వారికి చెందినట్టు భావించడం సబబే అయ్యుండగా, నాయకులు జాగ్రత్తగా ఉండకపోయినట్లయితే, క్రీస్తు యొక్క శిష్యులుగా చేయబడినవారు వీరికి సేవ చేసేదానికి బదులు వారే సేవ చేయించుకునే అపాయంకూడా యిందులో ఉంది (మత్తయి 20:28). “పురాతనపు కఠోరమైన సిలువ” మెత్తని ప్రత్యేకమైన సీటుగా (కూర్చుండే స్థలముగా) సంఘ సభ్యులు మార్చుకున్నప్పుడు నాయకులు విలపిస్తారుగాని, వారు దానికి ఎందుకు ఆశ్చర్యపడాలి? నూతనంగా క్రైస్తవులైనవారు స్వార్థరహితమైన త్యాగపూరితమైన విధేయత కలిగియుండేలా నాయకులు వారికి పిలుపునివ్వాలి. పిల్లలు దేనికొరకు ఏడ్చితే దానినంతటినియిచ్చిన మీదట, వారిని ఎందుకు భౌతికవాదులుగా చేశామా అని బాధపడే తల్లిదండ్రులవలె నాయకులు ఉండకుండ జాగ్రత్తపడాలి. జాన్ ఎఫ్. కెనడీ చెప్పిన మాటలను మార్చి చెప్పాలంటే, “సంఘం నీకు ఏమి చేయగలదో అని అడుగకు, నీవు సంఘం కొరకు ఏమి చేయగలవో అడుగు”

స్వయం – సంతుష్టి కల్గించడానికి మూలమైనట్టు సంఘాన్ని చూచే దానికి భిన్నంగా, మిషన్ వర్క్ సంఘం యొక్క కేంద్ర కార్యకలాపమై యుండేలా సంఘ నాయకులు బోధించనారంభించాలి. సంఘము నాల్గురకాలైన పనులు కలిగియుండాలని బైబిలును ఆధారం చేసికొని మనం చెప్పవచ్చు. అవి: సువార్త ప్రకటన, క్షేమాభివృద్ధి, ధర్మకార్యాలు, ఆరాధన – అనేవి. ఈ నాల్గింటిలోను, “సంఘం ఏమై యుండాలి?” ఎందుకు? అని మనం అడిగినప్పుడు, సువార్త ప్రకటన ఎక్కువ ప్రాముఖ్యతను పొందాలి.

(1) సంఘము, క్రీస్తు శరీరమైయున్నందున, క్రీస్తు ప్రభువు ఎందుకు వచ్చినట్టు చెప్పు కున్నారో, దానిని సంఘం చేయడానికి వెదకాలి – అంటే, నశించిన దానిని వెదకి రక్షణలోనికి నడిపించాలి (లూకా 19:10).

(2) సువార్తను ప్రకటించడం అనేది ప్రాథమికమయ్యింది, అదిలేకుండ, క్షేమాభివృద్ధి ఎక్కడను జరుగదు – సరిగదా, సత్కార్యాలు – చేయడానికిని, ఆరాధనలో దేవుని ఆనందింప జేయడానికిని ఎవరూ ఉండరు.

(3) సంఘం మాత్రమే చేయగలిగింది సువార్త ప్రకటించడం. జనులు మంచిగా ఫీలయ్యేలా యితరులు ఎవరైనా సహాయం చేయగలరు; యితర సత్కార్యాలు కూడా చేయగలరు; కాని నశించిన లోకానికి రక్షింపబడే క్రీస్తు యొక్క సువార్తను క్రొత్త నిబంధన సంఘం మాత్రమే ప్రకటించగలదు, యింకెవరూ దాన్ని చేయరు!

అందువలన, మిషన్ వర్క్ అనేది, చేయడం తటస్థించినప్పుడు చేయదగిన మంచిపనియే సుమీ, అది సంఘం యొక్క పరిధిలో ఉన్న పనియే. మిషన్ వర్క్ అనేదే ప్రధానమైన ఉద్దేశమైయుంది; మనం ఉండడానికి హేతువు అదే!

## ప్రాథమిక బైబిలు సత్యాలను తిరిగి స్థాపించు రక్షణను గూర్చి

మూడవది, రక్షణను గూర్చిన బైబిలు సిద్ధాంతాన్ని స్థానిక సంఘం కట్టుదిట్టంగా స్థిరపరచి, పురాతన సూత్రాలను నొక్కి చెప్పాలి:

(1) తమ స్వయంకృత పాపాన్ని బట్టి అందరు నశించి పోయారు.

(2) ఈ లోకంలో ఉన్న ఎవరైనా ప్రభువైన క్రీస్తు ద్వారానే రక్షింపబడాలి.

(3) సువార్తయే రక్షించుటకు దేవుని శక్తియై యున్నది.

(4) విశ్వాసం చేత కృపద్వారానే జనులు రక్షింపబడతారు.

(5) విశ్వాసంచేత కృపద్వారానే జనులు రక్షింపబడేది, వారు సువార్తకు విధేయులైనప్పుడు మాత్రమే లేక దేవుని చిత్తాన్ని జరిగించినప్పుడు మాత్రమే.

(6) క్రొత్త నిబంధనలో తెలుపబడినట్టు, లెక్క అప్పగించవలసిన (లేక బాధ్యులైన) జనులు క్రీస్తుయొక్క సువార్తకు లోబడనట్లయితే, వారు నశించిపోయినట్టే.

(7) లోకంలో అబద్ధ బోధకులున్నారు. వారి అబద్ధపు బోధ రక్షింపనేరదు, మరియు వారు నశించినవారైయున్నప్పటికిని, వారి అనుచరులు రక్షింపబడియున్నామని తలంచవచ్చు.

(8) నశించినవారికి సువార్త ప్రకటించవలసిన బాధ్యత తన సంఘానికి క్రీస్తుప్రభువుచే అప్పగింపబడింది. ఈ పనిలో క్రైస్తవులు తప్పిపోయినట్లయితే, నశించినవారు రక్షింపబడనేరరు.

(9) క్రొత్త నిబంధనలో ఒకే ఒక సంఘం మాత్రమే గుర్తింపబడింది. మరియు బైబిల్లో చూపబడ్డ విధంగా ఆ సంఘంలో ఆరాధించవలసిందిగా దేవుడు మనలను కోరుతున్నాడు.

(10) పరలోకం, నరకం అనేవి ఉన్నాయి, మనతో చేర్చి, ఈ జీవిత కాలంలో ఏమి చేస్తున్నామో అనే దాని మీద నిత్యత్వం మనం పరలోకంలో ఉంటామో లేక నరకంలోనే ఉంటామో అనేది ఆధారపడియుంటుంది.

అనేక సందర్భాలలో, ఈ వాస్తవాలు గుర్తించనందువలననే (వీటిని గూర్చిన అవగాహన లేనందుననే) సంఘము తక్కువ మిషినెరీ పని చేస్తూ ఉండవచ్చు – మరియు సాంఘీకంగాను,

మానసికంగాను దాని ప్రజల యోగ క్షేమాలను మెరుగు చేయడానికి సంఘం మళ్లింది. ఉదాహరణకు, జనులు నశించి పోయారని సువార్త వారిని రక్షింస్తుందని, లేదా సువార్త ప్రకటించే బాధ్యత మనకున్నదని మనం నమ్మకయున్నట్టయితే రక్షించు సందేశాన్ని నశించినవారికి ప్రకటించే ఏ గొప్ప పాటును మనం పడడం లేదన్నమాటే. మరోవైపు, సువార్తను ప్రకటించడంలో మనం ఎక్కువ చురుకుగా ఉన్నట్టయితే, మూడు గొప్ప సత్యాలను మనం స్థిరపరచవలసియుంటుంది – కేవలం ప్రకటించడం మాత్రమే కాదు గాని, మనం నమ్మినట్లయితే, వాటి ప్రకారం మనం నడుచుకోవలసియుంటుంది!

## నియమింప బడిన గొప్ప పనిని గూర్చి లోకవ్యాప్తమైన దృక్పథం కలిగియుండు

నాల్గవది, నియమింపబడిన గొప్ప ఆజ్ఞను పాటించేటప్పుడు (లేక పఠించేటప్పుడు) స్థానిక సంఘం లోకమంతటిని గూర్చి ఆలోచించాలి. మనం మిషన్ మైండెడ్ అయ్యుండాలంటే, నియమింపబడిన గొప్ప ఆజ్ఞ విషయంలో సార్వత్రికమైన దృక్పధాన్ని పెంచుకోవాలి. మన పట్టణాలు, రాష్ట్రాలు, దేశం, అనే సరిహద్దులను దాటిన స్మృతి అవసరమైయుంటుంది.

అపొ. 1:8ని అపార్థం చేసికొనడంవలన కావచ్చు, మన సొంత పట్టణాలు, రాష్ట్రాలు, దేశం సంపూర్ణంగా సువార్తతో నింపేవరకు యితర ప్రాంతాలలో సువార్త ప్రకటించే బాధ్యతలేదని మనం నమ్ముతున్నట్టున్నాం. అయితే బైబిలు అలాటి భావనను బోధించలేదు. దానికి భిన్నంగా, బహు దూరంగా ఉన్నవారికి సహితం సువార్త చేరాలని దేవుడు వాంఛిస్తున్నట్టు బైబిలునిండ సూచనలున్నాయి. అబ్రహాము సంతానం ద్వారా సమస్త జనములు ఆశీర్వదింప బడతారనియుంది (ఆది. 12:3). మెస్సీయా యొక్క రాజ్యములో సమస్త దేశములవారు (సకల జనులు) రక్షణను కనుగొంటారని ప్రవచింపబడింది (యెషయా 2:2, 3). “సర్వ లోకమునకు వెళ్లి” సమస్త జనులను తనకు శిష్యులనుగా చేయుడని ప్రభువైన యేసు ఆజ్ఞాపించారు (మార్కు 16:15; మత్తయి 28:18-20). భూదిగంతములవరకు అపొస్తలులు తనకు సాక్షులైయుంటారని ప్రభువు తెలిపారు (అపొ. 1:8). వాస్తవానికి, లోకమంతటిలో దేవుని వాక్యము ఎలా ప్రభలిందో చూపించడానికి కార్యగ్రంథం కొంతవరకు వ్రాయబడింది. క్రీస్తు కొరకు లోకమంతటిని గూర్చిన దృష్టి కలిగియుండాలన్నట్టు క్రైస్తవులు సవ్వాలు చేయబడ్డారు. పౌలు యొక్క జీవిత కాలంలోనే ఆనాటికి ఎరుకైన లోకానికి సువార్త ప్రకటింపబడింది (కొలస్సీ. 1:23). ఈ భూగోళం యొక్క నలుమూలలనుండి వచ్చిన జనం పరలోకంలో దేవుని ఆరాధిస్తారు:

> అటు తరువాత నేను చూడగా, ఆదిగో, ప్రతి జనములో నుండియు ప్రతి వంశములో నుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడు వారిలోనుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై, ఖర్జూరపు మట్టలు చేతపట్టుకొని సింహాసనము ఎదుటను గొర్రెపిల్ల యెదుటను నిలువబడి సింహాసనాసీనుడైన మా దేవునికిని గొర్రెపిల్లకును మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి (ప్రకటన 7:9, 10).

ఈ గ్రహం మీద జీవించే 600 కోట్ల జనులలో ఉన్న సంఘ సభ్యులు కేవలం బహు

అల్ప శాతమేనని మనము గుర్తించాలి. లోకంలో ఉన్న సభ్యత్వమంతటిని మనము లెక్కించినట్లయితే, ప్రపంచ జనాభాలో మనం కొద్ది శాతం మాత్రమే అయ్యుంటాం. పైగా, లోకమంతటిలో క్రైస్తవులనబడే వారిని లెక్కించినట్లయితే బహుశా ప్రపంచ జనాభాలో 30 శాతం వరకు ఉండవచ్చు. ఇది మన ప్రపంచం: 600 కోట్ల జనాభాతో నశించిన లోకం 200 దేశాల్లోను, ప్రాంతాల్లోను విభిన్నమైన నాగరికతలతోను విస్తరించియున్నారు. మన చర్చి బిల్డింగ్ ద్వారాల వెలుపల విస్తరించియున్న లోకాన్ని... మన యిరుగుపొరుగును దాటి,... మన పట్టణపు హద్దులను దాటి... మన ప్రాంతము, రాష్ట్రముదాటి... మన దేశాన్నిదాటి... పారజూచినప్పుడు మాత్రమే క్రీస్తు ప్రభువు చూచినట్టు మనము చూడగలుగుతాం. అప్పుడు మాత్రమే కేవలం యింటివద్దనే కాకుండ "అక్కడ కూడా" సువార్త ప్రకటించాలనే అభిలాష మనకు ఆరంభమయ్యే అవకాశముంటుంది.

## విదేశీయ సువార్త ప్రయాసలయందు సహాయపడడానికి అవకాశాలు కల్పించు

అయిదవది, విదేశీయ సువార్త ప్రయాసలయందు సంఘ సభ్యులందరు వ్యక్తిగతమైన యింటరెస్ట్ తీసికోవలసిన అవసరముంటుంది. విదేశీ సువార్త ప్రయాసలు వేర్లు తన్ని ఎదిగేలాటి వాతావరణాన్ని సంఘ నాయకులు స్థానిక సంఘంలో కల్పించిన తోడనే స్వయంగా వ్యక్తులు ఆ ప్రయాసల్లో పాల్పొందేలా సభ్యులకు అవకాశాలను కల్పించాలి.

ఇందుకుగాను, మిషన్స్‌ను గూర్చియు మిషనెరీస్ గూర్చి వార్తలు బయటపెట్టబడి, స్థానిక సంఘానికి సంగతులను చెప్పవలసియుంటుంది. మిషన్‌వర్క్‌ను గూర్చి స్థానిక సంఘంతో పంచుకునే ఉద్దేశంతో వారి యెదుటికి మిషనెరీలను తోడుకొని వచ్చే అవకాశాల కొరకు నాయకులు వెదకాలి.

క్రైస్తవులు ఈ పనుల్లో అభిలాష కనుపరచేలా వారిని సమ్మతింపజేసే ప్రయాసలు జరగాలి. ఉపదేశము, ఉద్దేశం, కలిగించడం, నమ్మునట్లు చేయడం: అనే సాధనాలను ఉపయోగించి గొప్ప మిషనెరీ అభిలాషలను పుట్టించేలా నాయకులు ప్రోత్సహించాలి. ప్రసంగ వేదికనుండి, బైబిలు తరగతి పాఠాల పరంపరలు, భక్తి భావన కూడికలు, వర్క్ షాపులు వగైరాలనుండి విదేశీ సువార్త ప్రయాసలకు సపోర్టులభించేలా ప్రసంగం యొక్క చర్చనీయాంశాలను ఉంచాలి.

ఈ పనులలో వ్యక్తిగతంగా చురుకుదనం సభ్యులు చూపేలా ఆచరింపదగిన అవకాశాలను వారికి యివ్వాలి. అనేక మార్గాలలో విదేశీ సువార్త ప్రయాసలలో పాలుపొందేలా సంఘ సభ్యులు ఒక భాగమై యుండడం మంచిదని భావిస్తున్నా, మిషనెరీని పనిలో పంపేటప్పుడు వారు విమానాశ్రయం దగ్గరకు రావచ్చు, అలాగే అతడు తిరిగి వచ్చే సమయంలో కూడా. వారు మిషనెరీల పక్షంగా, రిపోర్టర్లుగాను, పబ్లిషర్స్‌గాను, ఉండవచ్చు, మిషనెరీస్‌తో వారు ఉత్తర ప్రత్యుత్తరాలు నడపవచ్చు, వారికి "కేర్" పేకేజ్‌లను పంపవచ్చు, ప్రత్యేకమైన సంఘటనల సమయంలో వారిని జ్ఞాపకం చేసికోవచ్చు. కరెస్పాండెన్స్ మూలంగా వారు పరదేశంలో ఉపదేశింపవచ్చు. అల్పకాలపు ప్రాంతాలకు మిషనెరీ – ప్రయాసలలోను, బహిరంగ సభలలోను సహాయపడవచ్చు. సంఘం బలహీనంగా ఉన్నప్రాంతాలకు బలవంతమైన క్రైస్తవులు వెళ్లేలా ప్రోత్సహించవచ్చు. యౌవనస్థులైన క్రైస్తవులను మిషనెరీ అప్రెంటిస్‌షిప్ మూలంగా తర్ఫీదు నివ్వవచ్చు.

మిషన్‌మైండెడ్ నాయకత్వం స్థానిక సంఘానికి ఉన్నట్టయితే, సంఘం పట్ల బైబిలు యొక్క ఉద్దేశం, రక్షణ విషయంలో బైబిలు సిద్ధాంతాన్ని తిరిగి స్థాపించడం, నియమింపబడిన గొప్ప పనిని గూర్చి భౌగోళిక దృక్పథం, మిషన్స్‌లలో పని కలిగియుండడానికి అవకాశాలు వీటి ఫలితంగా సంఘ సభ్యులు మిషన్ మీద తమ దృష్టిని నిలపడానికి దాదాపుగా సిద్ధపడి యుంటారు.

## సంఘాన్ని ఫలభరితమైన మిషనెరీ పనికి నడిపించడం

సంఘ నాయకులకు ఎదురయ్యే రెండవ సవ్వాలు – విదేశీయ సువార్త పని సరిగా జరిగించేలా అభయం యివ్వాలి – అంటే అది ఎంతో ఫలభరితంగా జరుగుతుందనేది కావాలి.

ఈ సందర్భంలో తమదికాదని వాదించే పలువురు అవసరమైయుంటారు. (1) మిషన్ వర్క్ ఏ మార్గంలో చేసినా అది తప్పే. (2) తరచుగా, మిషన్స్‌లో, ఒక్క సరియైన మార్గం ఏదిలేదు: బహు ఫలభరితమైన మార్గం ఒక స్థలంనుండి మరో స్థలానికి, సమయంనుండి సమయానికి మారుతూ ఉంటుంది. (3) నేడు సిఫారసు చేయబడిన (పద్ధతులను) ఆచరణలను అనుసరించని మిషనెరీలే గొప్ప పనిని జరిగించారు. (4) దేవుడు దీవించినట్లయితేనే మన పద్ధతులు పని చేస్తాయి; ఆయన మాత్రమే వృద్ధి కలుగజేయువాడు!

గతంలో మిషన్స్ మీద ఖర్చు పెట్టిన డబ్బులో, ఎక్కువ భాగం మానవ కన్ను చూడగలిగి నంతవరకు, ఫలభరితంగాను, వృధాగాను చేయబడినట్టే. సాధ్యమైనంత శ్రేష్ఠమైన మార్గంలో ప్రభువు సొమ్మును వినియోగించాలనే అభిలాషతో, నాయకులు (సరియైన) పద్ధతులను వినియోగించడానికి ప్రయత్నించాలి మరియు దీర్ఘకాలంలో ఫలభరితంగా ఉండే పనులను వారు సపోర్టు చేయాలి.

## ముగింపు

ఏదేశంలోనైనా, అది పెద్దగాని చిన్నగాని, క్రొత్తదిగాని పాతదిగాని, మిషన్‌వర్క్ అనేది స్థానిక సంఘాలన్నిటికి సవ్వాలుగా ఉంటుంది. ఏ స్థలంలోనైనా, సంఘం ఆరంభించినది మొదలు, సువార్త ఎక్కడ ప్రకటింపబడలేదో అక్కడ ప్రకటించవలసిన బాధ్యతను నేర్పించాలి. Abilene Christian University 1973లో, Wendell Broom తరచుగా క్లాసులో యిలా అనేవాడు, “మిషన్‌యొక్క లక్ష్యము సంఘాలు స్థాపించడం, అవి తిరిగి సంఘాలు స్థాపించడం, అవి తిరిగి సంఘాలు స్థాపించడం....”

నేను ఆస్ట్రేలియాలో మిషన్‌లో పని చేస్తుండేటప్పుడు, ఆస్ట్రేలియాలోని సంఘం సహాయం పొందుతున్నప్పటికీ, అంటే అక్కడ ప్రీచర్లు పైదేశాలనుండి సహాయం పొందుతున్నప్పటికీ అక్కడ సంఘంలోని మిషనెరీలు, మలేషియాలో సువార్త ప్రకటించేలా ప్రోత్సహించారు, ఎందుకు? ఎందుకంటే, యువ సంఘం కూడా నియమింపబడిన గొప్పపనికి లోబడవలసిన అవసరముందని మేము విశ్వసించాం. ఇతరుల వద్దనుండి నిరంతరం సహాయం పొందబోని సంఘంగా తమ్మును తాము ఆలోచింపవలసియుంది, అయితే వేరొక స్థలంలో సువార్త ప్రకటించడానికి అది సాధనంగా ఉండే సంఘంగా రూపొందుతుంది – కేవలం పొందే

సంఘమే కాదు అది పంపే సంఘం కూడా.

మనమందరం మనలను యిలాగే చూచుకోవలసి యుంటుంది! “మరో స్థలంలో ఉండే జనులు వారి రక్షణకొరకు మన మీద ఆధారపడియున్నట్టయితే, వారి విషయమై మనమేమి చేస్తాం” అని అడుగు కొనడానికి మరీ క్రొత్తగా స్థాపింపబడిన సంఘంగాని, మరీ పురాతనంగా నిలిచియున్న స్థానిక సంఘంగాని ఏదీలేదు. నిజంగా అదే వాస్తవమైయుండవచ్చు.

## ఇచ్చుటను గూర్చి ఒక పాఠం

రోడ్డు ప్రక్కన కూర్చుండి అడుక్కునే ఒక భిక్షగాని గూర్చి ఈ కథ చెప్పబడింది. అతడు తన బొచ్చి పట్టుకుంటే, జనులు అందులో కొంచెంగా బియ్యం వేస్తూ ఉంటారట. అతడు తన తిండికి సంపాదించుకునే మార్గం అదే. కొన్ని సార్లు ఎవరో ఒకరు తన చేతిలో డబ్బులుకూడా వేస్తారట. ఒక రోజున రోడ్డుమీద ఊరేగింపు రావడం అతడు చూచాడట. “అది మంచిది” అని అతడు అనుకున్నాడట. “రాజకుమారుడు వస్తున్నట్టున్నాడు, తప్పక నేడు ఒక బంగారు నాణ్యాన్ని ఆయన తప్పకుండా నాకు యిస్తాడని” అతడు తలంచాడట.

అది నిజంగా రాజకుమారుడే, అతడు ఆ భిక్షగాని ప్రక్కన ఆగాడట, రాజరికపు దాత తనకు ఏమి యివ్వబోతాడోనని వాడు తన బొచ్చిని ఎత్తి పట్టి వేచియున్నాడట. అయితే భిక్షగాడు ఆశ్చర్యపోయేలా “నీవు నీ బియ్యాన్ని నాకు యిస్తావా?” అని రాజకుమారుడు అడిగాడట.

“అదినేను చేయలేను” నాకున్నది యావత్తు అదే, “నని ఆభిక్షగాడు బదులిచ్చాడట.”

మరలా రాజకుమారుడు, “నాకు నీ బియ్యంకావాలి” అని అడిగాడట.

“లేదు, నేను నా బియ్యాన్ని నీకు యివ్వలేను, భోజనానికి నాకు ఉన్నదంతా అదేనంటూ భిక్షగాడు గట్టిగా బదులిచ్చాడట.”

బియ్యంకొరకు రాజకుమారుడు మూడవసారి మనవి చేశాడట. నెమ్మదిగా ఆ భిక్షగాడు తన బొచ్చిలో నుండి మూడు బియ్యపు గింజలను తీసికొని రాజకుమారుని చేతిలో పెట్టాడట. అప్పుడు రాజకుమారుడు తన దట్టీ వద్ద వ్రేలాడుతున్న జేబులోనుండి మూడు బంగారు పూసలను తీసి వాడి బొచ్చిలో వేశాడట.

“అయ్యో నాబొచ్చిలో ఉన్న దానినంతటిని ఆయన చేతిలో నేను ఎందుకు కుమ్మరించ లేదు?” అంటూ వాటిని చూచి ఆ భిక్షగాడు వాపోయాడట.

---

సూచన

[1]ఈ భాగం “Involving the Rank-and-File Christian in Missions,” అనే పేరుతో Freed-Hardeman Lectureship, February 5, 1990. చేసిన ఉపన్యాసం నుండి కొంతవరకు సేకరించబడింది. తదుపరి *The World Evangelist* లో మూడు భాగాలుగా “Involving Every Christian in Missions,” అనే తలరాత క్రింద 19 (ఆగష్టు 1990) 1; (సెప్టంబరు 1990): 4; (ఆక్టోబరు 1990): 16. ప్రచురించబడింది.